అకాల వర్షం.. గాలిదుమారం



శంకరపట్నం: మామిడి కాయలు చూపుతున్న రైతు శ్రీధర్‌రెడ్డి

శంకరపట్నం: గాలివాన విధ్వంసానికి అన్నదాత అరిగోస పడుతున్నాడు. మండలవ్యాప్తంగా సోమవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన బీభత్సానికి ఆముదాలపల్లి, తాడికల్ సబ్ స్టేషన్ పరిధిలో 55 విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఈ రెండు ఏరియాల్లో 33కేవీ విద్యుత్‌లైన్ డీపీలు విరిగిపోవడంతో విద్యుత్ సరాఫరా నిలిచిపోయింది. మంగళవారం వేకువజాము నుంచి ట్రాన్స్‌కో ఏఈలు సంపత్‌రెడ్డి, రఘు పర్యవేక్షణలో సిబ్బంది, ట్రాన్స్‌కో కాంట్రాక్టర్ మరమ్మతు పనులు చేపడుతున్నారు. రాజాపూర్, ఇప్పలపల్లి, ధర్మారం, కన్నాపూర్, అర్కండ్ల గ్రామాల్లో చింతిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పాశం శ్రీదర్‌రెడ్డితోపాటు మరికొంతమంది రైతుల మామిడి కాయలు నేలరాలాయి. కేశవపట్నంలో కోతకు వచ్చిన వరి పైరు నేలకొరిగింది. నిర్మాణంలో ఉన్న బైపాస్ రోడ్డు, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయ్యింది. అకాల వర్షం అన్నదాతకు తీవ్ర నష్టం కలిగించింది.

కేశవపట్నం గ్రామంలో సోమవారం రాత్రి గాలివాన బీభత్సానికి ఒంటరి అవ్వ మాచమల్ల లచ్చవ్వ ఇంటి రేకులు విరిగిపోయాయి. దీంతో సాయం కోసం దిక్కు తోచని స్థితిలో ఉంది. ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు వస్తుందని భరోసాతో ఎల్కపల్లి లింగయ్య తాత్కాలికంగా రేకుల షెడ్డు వేసుకొని నివాసముంటున్నారు. ప్రకృతి కన్నెర్ర చేయడంతో రేకులు ఎగిరి పడ్డాయి. లింగయ్య కుటుంబం రాత్రంతా తమ్ముడి ఇంట్లో తల దాచుకున్నారు.

రాజాపూర్–కాచాపూర్ గ్రామాల మధ్య చెట్లు విరిగి రోడ్డుపై పడడంతో రెండు రోజులుగా ఆర్టీసీ బస్సు నిలిచిపోయింది. కరీంనగర్ డిపోకు చెందిన రెండు బస్సులు నిత్యం రాజాపూర్, కాచాపూర్ గ్రామాలకు వస్తాయి. సోమవారం రాత్రి రాజాపూర్ తపాలా కార్యాలయం రోడ్డుపై చెట్లు విరిగి పడడంతో రాకపోకలు నిలిచిపోయాయి.


వీణవంక: బేతిగల్ గ్రామానికి చెందిన కాల్వ సమ్మయ్య అనే వ్యక్తికి చెందిన ఇల్లుపై గాలిదుమారానికి చెట్టు విరిగి పడటంతో పూర్తిగా ధ్వంసమైంది. సోమవారం రాత్రి వీచిన బలమైన గాలులకు ఇంటి పక్కన ఉన్న వేప చెట్టు ఒక్కసారిగా ఇంటి పైకప్పు మీద పడింది. ప్రాణపాయ స్థితి నుంచి కుటుంబం బయటపడింది.



రాజాపూర్-కాచాపూర్ గ్రామల మధ్య రోడ్డుపై పడిన చెట్లు



బేతిగల్‌లో ధ్వంసమైన ఇల్లు



కేశవపట్నంలో ధ్వంసమైన ఇంటి వద్ద లచ్చవ్వ



కేశవపట్నంలో నిర్మాణంలో ఉన్న బైపాస్ రోడ్డుపై తడిసిన ధాన్యం



శంకరపట్నం: కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం



కేశవపట్నంలో నేలవాలిన వరి

క్లుప్తంగా

కళాశాల అధ్యాపకుల ప్రచారం



సీతారాంపూర్‌లో విద్యార్థితో మాట్లాడుతున్న అధ్యాపకులు

చిగురుమామిడి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవాలని, మంచి నాణ్యమైన విద్యనం దిస్తున్నట్లు లంబాడిపల్లి, సీతారాంపూర్, పీచుపల్లి, చిగురుమామిడిల్లో అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. మంగళవారం వారు రెండు టీంలుగా ఏర్పడి గ్రామాల్లో పదోతరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి మాట్లాడారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జనార్దన్, అధ్యాపకులు గోవర్ధన్‌రెడ్డి, కృష్ణమోహన్, అనిత, మమత, స్వరూప, కవిత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన నాయకులు



గన్నేరువరం: మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నరేందర్‌ను బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం కలిసి శాలువాతో సత్కరించారు. లక్ష్మణ్, సుధాకర్, రవి, భూమయ్య, అంజయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్



ఆముదాలపల్లి పంచాయతీలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేస్తున్న ఏఈవో

శంకరపట్నం: గ్రామాల్లో మంగళవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను ఏఈవోలు చేపట్టారు. కేశవపట్నం రైతు వేదిక, ఆముదాలపల్లి గ్రామ పంచాయతీలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధితోపాటు ఇతర వ్యవసాయ సంబంధ పథకాల కోసం ఏఈవోలు రైతుల భూమి పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్, ఫోన్ లింక్ వివరాలను రైతువారీగా రిజిస్ట్రేషన్ చేపట్టారు.

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ లబ్ధి పొందేందుకు ఏఈవో వద్ద ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏవో వెంకటేశ్ తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

వీణవంక: మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని ట్రైనీ ఎస్సై సాయి కృష్ణ అన్నారు. కోర్కల్ గ్రామ శివారులో మంగళవారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు.

పశు వైద్యశిబిరం

గన్నేరువరం: గన్నేరువరంలో మంగళవారం పశు వైద్యాధికారులు పశు వైద్యశిబిరం నిర్వహించారు. 198 ఆవులు, గేదెలకు గాలికుంటు టీకాలు వేశారు. జూనియర్ వెటర్నరీ అధికారి అభిషేక్‌రెడ్డి, సిబ్బంది దేవరాజ్, సాగర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గన్నేరువరం: గుండ్లపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ తీగల కింద చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా బుధవారం ఉదయం 8.30 నుంచి 11.30 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుండ్లపల్లి, గునుకులకొండాపూర్, చొక్కాలపల్లె, మోత్కులపల్లి, తుమ్మవాని పల్లెలోని రైతులు సహకరించాలని కోరారు.

సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి



జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని దుబ్బ మల్లికార్జునస్వామి దేవాలయంలో ఎదుట సెంట్రల్ లైటింగ్, రోడ్డు, పరిసర ప్రాంతంలో లైటింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్‌కు దుబ్బ మల్లికార్జునస్వామి దేవాలయం ప్రధాన పూజారులు మేడిపల్లి వెంకన్న, మేడిపల్లి ఓదెలు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు.

ఇసుక డంపు స్వాధీనం



గంగాధర: ఆచంపల్లి గ్రామంలోని కృష్ణానగర్ శివారులో అక్రమంగా నిలువ చేసిన దాదాపు 12 ట్రాక్టర్ల ఇసుకను ట్రైనీ ఎస్సై స్వాతి మంగళవారం పట్టుకున్నారు. తహసీల్దార్‌కు స్వాధీనం చేశారు.

రైతులను ఆదుకోవాలి



ఇందుర్తిలో వరి పంట పరిశీలిస్తున్న నాయకులు

చిగురుమామిడి: వడగండ్ల వర్షం, ఈదురు గాలులతో పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం చెల్లించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న మామిడి, వరి పంటలను సుందరగిరి, గాగిరెడ్డిపల్లి, ఇందుర్తి గ్రామాల్లో మంగళవారం పరిశీలించారు. సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సహాయ కార్యదర్శి బూడిద సదాశివ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోలి బాపురెడ్డి, ఎనగందుల రాజు, మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వీణవంక: వడగండ్ల వాన, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మానకొండూర్, హుజూరాబాద్, శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట మండలాల్లో వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంగళవారం పరిశీలించారు.

రైతుకు తప్పని తంటాలు



మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం పరిశీలిస్తున్న రవిశంకర్

గంగాధర: ఆరుగాలం శ్రమించి పంట సాగు చేయగా వచ్చిన దిగుబడిని మద్దతు ధరతో అమ్ముకుందామంటే కేంద్రాల్లో రైతులకు తంటాలు తప్పడం లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని మంగళవారం పరిశీలించారు. అకాల వర్షంతో రైతులు ఆగమాగమయ్యారని, వారిని ఇబ్బందులు పెట్టకుండా ధాన్యం తూకం వేయాలన్నారు. కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులున్నారు.

నేటి నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

మానకొండూర్ రూరల్: మానకొండూర్ శివారులోని దేవుడిగుట్ట సమీపంలో స్వయంభుగా వెలిసిన శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి 16 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఆలయ చైర్మన్ కె.శ్రీనివాసచారి, ఈవో అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు, తాగునీరు, విద్యుత్, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

పాకిస్తానీలను భారత్ నుంచి పంపాలి



రామడుగు: రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు



శంకరపట్నం: డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రామడుగు: అక్రమంగా భారతదేశంలో నివాసముంటున్న పాకిస్తానీ దేశస్తులను వెంటనే దేశం నుంచి పంపించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్‌యాదవ్, నాయకులు ఉప్పు రాంకిషన్, పోచంపల్లి నరేశ్, అంజిబాబు, అంబటి నర్సింగరావు, శివ, లక్ష్మారెడ్డి, కట్ట రవీందర్, అంజిబాబు, రామ్ పాల్గొన్నారు.

గంగాధర: చెల్లుబాటయ్యే పత్రాలు లేకుండా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నివాసముంటున్న పాకిస్తాన్ వాసులను వెతికి వెళ్లగొట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు వైద రామానుజం, పెరుక శ్రావణ్‌కుమార్, తూం నారాయణ, కోల అశోక్, మల్యాల వినయ్‌సాగర్, రాజిరెడ్డి, ఆకుల మనోహర్, రేండ్ల శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: దేశంలో ఉన్న పాకిస్తానీలను గుర్తించి పంపించాలని డిప్యూటీ తహసీల్దార్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందించారు. అనిల్, వెంకట్ రెడ్డి, నరేందర్, కొంరయ్య, శ్రీనివాస్, సాగర్, అశోక్, సారయ్య, రాజు, సాయి, సంపత్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: పాకిస్తానీయులను దేశం నుంచి తరమాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ నవీన్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. బత్తిని ప్రశాంత్, జిట్ట కుమార్, అర్ధవెల్లి శ్రీనివాస్, చల్లా అనూష్, గుర్రం సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: తహసీల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు మంగళవారం బీజేపీ నాయకులు వినతిపత్రం అందించారు. పాకిస్తానీయులను వెళ్లగొట్టాలని కోరారు. నాయకులు రాజిరెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

జమ్మికుంట: దేశం నుంచి పాకిస్తాన్, బంగ్లాదేశ్ వాళ్లను పంపించాలని తహసీల్దార్ రాజుకు బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి అకుల రాజేందర్, గణేశ్, రాజేశ్ ఠాకూర్, ఇటుకాల స్వరుప, బుచ్చ శివన్న, మోతే స్వామి, అశోక్, వల్లపు రవి, మోడం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: పాకిస్తానీలను వెంటనే బహిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతిరెడ్డి, రమేశ్, నల్ల లింగారెడ్డి, రావుల విజయ్‌బాబు, లావణ్య, మురహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



రామడుగు: చిప్పకుర్తి గ్రామంలో శ్రీరేణుక మాత ఎల్లమ్మ దేవాలయం నిర్మాణ పనులకు గ్రామానికి చెందిన పులి లత–ఆంజనేయులుగౌడ్ కుటుంబ సభ్యులు రూ.1,00,116 మంగళవారం గౌడ కుల సంఘానికి విరాళంగా అందజేశారు. సింహద్వారానికి అవసరమైన తలుపులకు రూ.లక్ష కూడా అందజేస్తామని తెలిపారు. గౌడ సంఘం పాలక వర్గం, సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఆరాధనోత్సవం

చొప్పదండి: పట్టణంలోని హరిహర క్షేత్రంలో బుధవారం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

సమ్మె నోటీసు అందజేత



జమ్మికుంట: వినతిపత్రం అందిస్తున్న నాయకులు, కార్మికులు

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల్లో పని చేస్తున్న ఆశ కార్యకర్తలందరం ఈనెల 20న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ప్రిసిల్లకు నోటీసు అందించారు. మంగళవారం ఆశ కార్యకర్తల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మారెల్ల శ్రీలత ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ.. తమకు స్థిరమైన వేతనం లేదని, వెట్టిచాకిరి చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సమ్మెలో భాగస్వాములమవుతున్నట్లు చెప్పారు. ఆశ కార్యకర్తల సంఘం మండల శాఖ అధ్యక్షురాలు నాగెల్లి పద్మ, కార్యదర్శి బోయిని ప్రియాంక, శ్వేత, సుజాత, లక్ష్మి, కవిత, పూజ, తార, సరోజన తదితరులున్నారు.

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ అసోసియేషన్ అనుబంధ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు మే 20న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనేందుకు మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్‌కు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు కోలమల్ల రవి, క్యాషియర్ నరేందర్, సభ్యులు మొతే రమేశ్, పద్మ, సపంత్, మల్లేశ్, సరోజన తదితరులు పాల్గొన్నారు.

హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు, స్వాములు

ఇల్లందకుంట: ఈనెల 22న సాయంత్రం 4 గంటలకు హిందూ ఏక్తా యాత్రలో హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను బీజేపీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతిరెడ్డి, తడిగొప్పుల రమేశ్, నల్ల లింగారెడ్డి, తాళ్ల లావణ్య, రావుల విజయ్‌బాబు, మురహరి గోపాల్, శంకర్, మట్ట పవన్‌రెడ్డి, దేవేందర్, చదువు సాయిరెడ్డి, సునీల్, హనుమాన్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి: తహసీల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ప్రజా మరుగుదొడ్డి అలంకారప్రాయంగా మారింది. నిత్యం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అనుకూలంగా ఉంటుందనుకున్న ప్రజా మరుగుదొడ్డి ఆరంభ శూరత్వంగానే మారింది. అధికారులు చొరవ తీసుకొని ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
నాగరాజు, మున్సిపల్ కమిషనర్, చొప్పదండి, సెల్: 9949267882

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

విద్యార్థినికి ప్రోత్సాహం



విద్యార్థినికి విమాన టికెట్ అందజేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్/గంగాధర: ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్తున్న విద్యార్థిని ప్రోత్సహించి తన గొప్ప మనస్సును చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చాటుకున్నారు. గంగాధర మండలం బూరుగుపల్లికి చెందిన పేద వ్యవసాయ రైతు కూతురు గడ్డం శతాక్షి లండన్‌లోని గ్రీన్‌విచ్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం వచ్చింది. ఈమేరకు లండన్‌కు వెళ్లేందుకు అవసరమైన రూ.70 వేల విలువైన విమాన టికెట్‌ను మంగళవారం తన నివాసంలో అందజేశారు. అంబేడ్కర్‌లా భారతదేశానికి ఖ్యాతి తీసుకురావాలని సూచించారు. విమాన టికెట్ అందజేసిన ఎమ్మెల్యేకు శతాక్షి కృతజ్ఞతలు తెలిపారు. కాగా విద్యార్థినిని ప్రోత్సహించి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యేను మండల ప్రజలు అభినందించారు.

కాంగ్రెస్ నాయకుల సమావేశం

గంగాధర: వెంకటాయపల్లి గ్రామంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు.

గంగాధర: రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రైతులకు భరోసా ఇచ్చారు. వెంకంపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సందర్శించి రైతులతో మాట్లాడారు. నాయకులు ముత్యం శంకర్, బైరిశెట్టి సంపత్ తదితరులున్నారు.

పత్తి విత్తనాల కొనుగోలుపై అవగాహన



మాట్లాడుతున్న ఏవో ఖాదర్ హుస్సేన్

జమ్మికుంట: బిజిగిరిషరీఫ్ గ్రామంలోని రైతు వేదికలో ఏవో ఎండీ ఖాదర్ హుస్సేన్ ఆధ్వర్యంలో పత్తి విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద పత్తి విత్తనాలు కొనుగోలు చేసి రసీదు, లాట్ నంబర్లను పొందాలన్నారు. అనాధికారిక వ్యక్తుల నుంచి లూస్ విత్తనాలు కొనుగోలు చేయొద్దని, బీటీ-2 విత్తనాల రకాలు సుమారు ఒకేవిధంగా దిగుబడి సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని, అధిక దిగుబడి వస్తున్నాయనే అపోహలతో బ్లాక్ మార్కెట్‌లో కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. వర్షాలు పడిన తర్వాత పత్తి విత్తుకోవాలని సూచించారు. ఏఈవో మహేందర్ పాల్గొన్నారు.

చొప్పదండి: పట్టణంలోని రైతు వేదికలో వ్యవసాయాధికారులు మంగళవారం రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏవో వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఎరువుల వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన



బొమ్మనపల్లిలో పాట పాడుతున్న కళాకారిణి

చిగురుమామిడి: బొమ్మనపల్లి, ఉల్లంపల్లి, సుందరగిరి, రేకొండ గ్రామాల్లో మంగళవారం డ్రగ్స్ నిర్మూలనపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల ఆవరణలో జేఏసీ నాయకులు, కళాకారులు పాటల ద్వారా డ్రగ్స్ ఎంత ప్రమాదకరమో వినిపించారు. బొమ్మనపల్లిలో మండల పంచాయతీ అధికారి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. అతి ప్రమాదకరమైన డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోకన్వీనర్ డేగల సారయ్య, ఏపీఎం సంపత్, మాజీ ఎంపీటీసీ మిట్ట పెల్లి మల్లేశం, కానుగంటి సత్యనారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, అజయ్‌కుమార్, సీసీలు వెంకటమల్లు, వెంకటేశ్వర్లు, మహిళలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఎల్లమ్మ బోనాలు

శంకరపట్నం: కొత్తగట్టు గ్రామంలో మంగళవారం గౌడ కులస్తులు బోనాల పండుగ నిర్వహించారు. రేణుకా ఎల్లమ్మ తల్లికి మహిళలు బోనాలు, నైవేద్యం సమర్పించారు.